రూ.22 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణాలు

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల 13వ వార్డు కొబ్బరితోట వీధిలో ముసడా కొండలరావు ఇంటి నుండి కొంబతుల మోహనరావు ఇంటి వరకు ఎన్ఆర్ఇజిఎస్ నిధులు సుమారు రూ. 2లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు జనసేన పార్టీ నాయకులు రొబ్బా మహేష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రొబ్బ మహేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కృషి ఫలితంగా ఎనర్జీఎస్ నిధులతో ఈ రోడ్డు నిర్మాణాలు చురుకుగా జరుగుతున్నాయని మహేష్ తెలిపారు.

శ్రీ చైతన్య విద్యా సంస్థలను వెంటనే సీజ్ చేయాలి

ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు జిల్లా బి.బాబ్జి

విశాలాంధ్ర - అనకాపల్లి: పట్టణంలో ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కళాశాలు విద్యార్థుల దగ్గర నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ పుస్తకాల పేరులతో విద్యార్థుల దగ్గర నుండి లక్షల రూపాయలు అక్రమంగా వసూలు చేస్తూన్నారని అనకాపల్లి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు జిల్లా బి.బాబ్జి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీకి అంతులేకుండా పోయిందన్నారు. లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ ఎక్కడా కూడా విద్యాశాఖ అధికారులు కనీసం కన్నెత్తి కూడా చూడడం లేదని ఆయన అన్నారు. విద్యాశాఖ అధికారుల తీరు నిమ్మకు నీరెత్తినట్టుగా ఉందన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఈ విధంగా ఫీజులు దోపిడీ జరుగుతున్నప్పటికీ ఎందుకు వారు నోరు మెదపడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడా కూడా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపైన రైడ్స్ నిర్వహించి వారి మీద చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ యంత్రాంగం మొత్తం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపైన చర్యలు తీసుకోవడంలో విఫలమైందన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ కళాశాల వారి దగ్గరే టెక్ట్స్ బుక్స్, యూనిఫామ్‌లు టై బెల్టు వంటివి తీసుకోవాలని పాఠశాల క్యాంపస్‌లోనే ఒక స్టోర్‌ని మెయింటైన్ చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయన్నారు. వెంటనే ఆ యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిరసన కార్య క్రమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు జగదీష్ సింహాద్రి, జిల్లా సభ్యులు రాజు సంతోష్, యశ్వంత్. తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దు

విశాలాంధ్ర - చోడవరం: ఈ నెల 21న విశాఖపట్నం లో జరుగనున్న యోగాంధ్ర కార్యక్రమంలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా ఏజెన్సీ, ఇతర ప్రాంతాల నుండి ప్రాంతం నుంచి వచ్చే బస్సులు, ఇతర వాహనాలకు ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలిగించకూడదని చోడవరం పట్టణ ప్రజలకు స్థానిక పోలీసులు గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ మేరకు స్టేషన్ సిఐ ఉత్తర్వులు మేరకు చోడవరం పట్టణ ప్రధాన రహదారి, ఇతర ప్రాంతంలో భారీ వాహనాలు పెద్దపెద్ద వాహనాలు చిన్న వాహనాలు ఏ ఇతరమైన వాహనాలు కూడా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా మెయిన్ రోడ్‌లో ఆపకుండా ఉండేందుకు మైక్ అనౌన్స్మెంట్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.

రైతులకు వరి విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర - మునగపాక: మండలంలో తోటాడ సచివాలయంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు రైతులకు విత్తనాలు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం స్థానిక ఎమ్మెల్యే అనునిత్యం పనిచేస్తున్నారన్నారు. పంట కాలువల ద్వారా వ్యవసాయానికి సకాలంలో నీరు అందేంచేందుకు కాలువలు నిర్వహణ పనులు చేపడుతున్నారన్నారు. అలాగే రైతులకు ప్రభుత్వం సకాలంలో నాణ్యమైన విత్తనాలు సరఫరా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి,గ్రామ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు పొలమరశెట్టి మురళి, జనసేన పార్టీ నాయకులు ఏ.వి సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షులు ఆడారి సన్యాసినాయుడు, ఆళ్ల వెంకటేష్, బి.రాము, బి.గణేష్, కె.అప్పారావు, ఆడారి గణేష్, మొల్లేటి ఆనంద్, కొయ్య శేషు, పి.బాల, ఎం.త్రినాథ్, డిజె భార్గవ్, రాము, రమణ పాల్గొన్నారు.

దేవరాపల్లి: మండలం బోయిలకింతాడ గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద రానున్న ఖరీఫ్ సీజన్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రైతు సభ్యులుకు అందిస్తున్న 10 రకాల వరి విత్తనాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ బూరె బాబురావు, టీడీపీ నాయకులు కొమార బాబురావు, దాసరి వెంకునాయుడు, వి.సత్యారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయిలకింతాడ గ్రామ సచివాలయం వ్యవసాయ సహాయ అధికారి శరగడం యశోద, చోడవరం చక్కెర కర్మాగార చెరుకు అభివృద్ధి మండలి డైరెక్టర్ అన్నం రాము, దేవరాపల్లి మండల వైసీపీ వ్యవసాయ విభాగం అధ్యక్షులు అన్నం రామునాయుడు, గ్రామ పాల సంఘం అధ్యక్షులు దాసరి శ్రీను, మాజీ పాలసంఘం అధ్యక్షులు అన్నం సాంబమూర్తి, అన్నం వెంకటరావు కె.నాగేశ్వరావు, సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు రైతు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మునగపాక: మండలంలో అరబుపాలెం గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు గ్రామ సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు శరగడం యోగి నాగేశ్వరరావు,దొడ్డి బుజ్జి, దొడ్డి వెంకట సత్యనారాయణ,కొయిలాడ ఎర్ర నాయుడు, బొడ్డేడ గంగ, వైసీపీ నాయకులు బొడ్డేడ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

అటానమస్ డిగ్రీ కళాశాల ఫలితాల విడుదల

విశాలాంధ్ర - యలమంచిలి: స్థానిక శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2024 - 25లో అటానమస్ హోదా పొందాక జరిగిన రెండవ సెమిస్టర్ ఫలితాలు విడుదల అయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ ప్రేమ చంద్రశేఖర్ అన్నారు. గురువారం శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ ప్రేమ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాశాల సి.పి.డి.సి. సెక్రెటరీ సుబ్రమణ్యం, ఓల్డ్ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ జానకిరామ్, ఓల్డ్ స్టూడెంట్ లీడర్ శేఖర్ కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ రేఖా రామారావులు ఈ ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 300 మంది విద్యార్థులకు గాను 192 మంది ఉత్తీర్ణులై 64% ఫలితాలు సాధించినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ రామారావు తెలిపారు. విభాగాల వారీగా బిఎ ఆనర్స్ 72.97%, బికాం ఆనర్స్ 91.11%, బీఎస్సీ ఆనర్స్ 58.38% సాధించినట్టు రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు జగ్గారావు, పి.డి.పోలిరెడ్డిలతోపాటు అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్న భారత్

- అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్

విశాలాంధ్ర - పాయకరావుపేట: దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనతో భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందని అనకాపల్లి ఎంపీ, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన 11 ఏళ్ళు పూర్తి అయిన సంద ర్భంగా మండలంలోని పి.ఎల్.పురం గ్రామంలో వికసిత భారతదేశపు అమృతకాలం, సేవ, పరిపాలన కార్యక్రమం నిర్వహించారు. సీఎం రమేష్ మాట్లాడుతూ 60 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలనలో దేశంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ భారతదేశం నరేంద్ర మోడీ అభివృద్ధి పరిపాలనలో 11వ స్థానం నుంచి నాలుగో స్థానంలో చేరుకుందని, రాబోయే రోజుల్లో రెండవ స్థానంలో భారతదేశం నిలబడు తుందని తెలిపారు. పదివేల నుంచి 10 కోట్ల రూపాయల వరకు బ్యాంకుల ద్వారా రుణాలు, 40 కోట్లు జీరో బ్యాలెన్స్ అకౌంట్లు, రైతు బంధం పథకం కింద ఏడాదికి రైతుకు 12 వేల రూపాయలు తదితర దేశం గర్వించదగ్గ ప్రణాళికలు రూపొందిస్తున్న ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి దక్కిందన్నారు. పాయకరావుపేట నియోజవర్గంలో యువతకి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నట్లు తెలిపారు. బల్క్ డ్రగ్, స్టీల్ ప్లాంట్ తదితర పరిశ్రమలతో యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయని సీఎం రమేష్ అన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెద్దం బుజ్జి, తోట నగేష్, సర్పంచ్ వదాల సోమన్న దొర, ఎంపీటీసీ నాగం వెంకటరత్నం, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, వికసిత భారత్ కన్వీనర్ బీవీఎస్ వర్మ, కో- కన్వీనర్ డాక్టర్ బొల్లవరపు రత్న భరత్, పాకలపాటి రవి రాజు, బిజెపి పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ శ్రీరంగం రమేష్, మండల అధ్యక్షులు మంచాల గాంధీ, పట్టణ అధ్యక్షులు కువల కుమార్, వెలగా సుధాకర్, వేముల వెంకటేశ్వరరావు, కోనే రంగయ్య స్వామి, నారపురెడ్డి పద్మావతి, గీసాల పద్మావతి, దేవాది మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బెల్ట్‌షాపుల నిర్వహణపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

మండల సమావేశానికి పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు గైర్హాజర్

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో మద్యం షాపుల నుంచి విచ్చలవిడిగా గ్రామాల్లోకి మద్యం తరలిస్తున్నారని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కె.వెంకటలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా కొందరు అధికారులు తమ నివేదికలను వివరించారు. అదే సమయంలో ఎక్సైజ్ శాఖ హెడ్ కానిస్టేబుల్ తమ శాఖ వివరాలు వివరించారు. ఇదే సమయంలో ఎంపీటీసీలు బైపా శ్రీనివాసరావు, సేనాపతి రాము, వాకపాడు సర్పంచ్ మైలపల్లి శ్రీను కలుగజేసుకొని గ్రామాల్లోని ఎక్కడ పడితే అక్కడ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రతిరోజు మద్యం షాపు తెరిచిన వెంటనే షాప్ నుండి ఆటోలపై మద్యాన్ని గ్రామాలకు తరలిస్తున్నారని దీనిపై ఎందుకు దృష్టి పెట్టలేదని అడిగారు. ఈ సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేస్తానని ఆ అధికారి బదులిచ్చారు. భూమి రీ సర్వే విషయంలో ప్రాధాన్యత గ్రామాలను గుర్తించాలని ముఖ్యంగా ప్రస్తుతం వమ్మవరం రెవెన్యూ గ్రామంలో సర్వే నిర్వహించడం అభినందనీయమని ఎంపీటీసీ బాలం సూరిబాబు అన్నారు. అయితే గెడ్డ పాలెం, వమ్మవరం రైతులకు సంబంధించి భూములు ఎక్కువగా కొరుప్రోలు రెవిన్యూ పరిధిలో ఉన్నాయని ఆ గ్రామంలో త్వరగా రీ సర్వే చేస్తే రైతులకు మేలు జరుగుతుందని ఎంపీటీసీ సూరిబాబు, తహశీల్దార్ జె.రమేష్ బాబు దృష్టికి తీసుకొచ్చారు. నిబంధన ప్రకారంగా సర్వే జరుగుతుందని మీ సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లోని గృహ నిర్మాణ శాఖ అధికారుల తీరు బాగోలేదని గ్రామ ప్రజాప్రతినిధులకు తెలియకుండా సర్వే చేయడం జరుగుతుందని కొందరు ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తున్నారని వాటికి నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉందా అని పెదఉప్పలం సర్పంచ్ కోశెట్టి రమణ ప్రశ్నించారు. ప్రస్తుతానికి కొత్తగా గృహ నిర్మాణం పథకం మంజూరు కాలేదని గతంలో నిర్మాణాలు పూర్తి చేసిన వాటికి బిల్లులు చెల్లించడం జరుగుతుందని ఎవరికైనా గృహ నిర్మాణ పథకం కావాలంటే సచివాలయంలోని దరఖాస్తు చేసుకోవాలని ఎఈ యుగంధర్ తెలిపారు పలు విషయాలపై చర్చించారు .ప్రజా ప్రతినిధులు కొందరు హాజరు కాకపోగా అధికారులు యోగాంధ్ర కార్యక్రమానికి వెళ్లడం తో హాజరు కాలేదు. ఈ సమావేశంలో జెడ్పిటిసి కాకర దేవి, వైస్ ఎంపీపీలు బొలిశెట్టి గోవిందరావు, చోడిపల్లి అప్పన్న, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ కె కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో భూమి కాలువలో పూడికతీత

- పాయకరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ గెద్దం బుజ్జి

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయక రావుపేట, నక్కపల్లి మండలాల్లో 5 రెవెన్యూ గ్రామాలకు సంబంధించి సుమారు 2,300 ఎకరాల భూములకు సాగునీరు అందించే భూమి కాలువకు జనసేన పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ గెద్దం బుజ్జి సొంత నిధులతో పూడికతీత పనులు చేపట్టారు. సాగునీటి కాలువ ఎన్నికల్లో ఇచ్చిన హామీ సుమారు 11 కిలోమీటర్లు పొడవు ఉన్న భూమి కాలువకు చెందిన రైతులు పంటలు వేసే ముందుగానే పూడికతీత పనులు చేపట్టారు. పాయక రావుపేట తాండవ చక్కెర కర్మాగారం నుండి నక్కపల్లి మండలం ఉద్దండపురం వరకు భూమి కాలువలో పూడికతీత చేపట్టారు. కాలువ చివరి ఆయకట్టు భూముల వరకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో పూడిక తీత పనులు చేపట్టినట్లు గెద్దం బుజ్జి తెలి పారు. కాలువ చైర్మన్ గెద్దం చైతన్యతో కలిసి పూడికతీత పనులు పరిశీ లించారు. అయితే కాలువకు అవసరమైన గేట్లను ఏర్పాటు చేసేందుకు ఇరిగేషన్ అధికా రులు చర్యలు చేపట్టాలని కోరారు.

గేట్లు ఏర్పాటు చేయకపోతే కాలు వలో నీరు నిల్వ చేసే అవకాశం ఉండదని, నీరంతా వృథా అయ్యే అవకాశం ఉందని తెలిపారు. అధికారులు గేట్లు ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన ప్పుడు నీరు విడుదల చేయాలని కోరారు.

యోగా వాక్‌థాన్‌లో శాప్ చైర్మన్

విశాలాంధ్ర - సబ్బవరం: యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధ్ర ప్రసాద్ ఆధ్వర్యంలో బీచ్ రోడ్‌లోని ఏయు కన్వెన్షన్ సెంటర్ వద్ద గురువారం జరిగిన కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (శాప్) చైర్మన్ రవి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చునని, మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ఆయన వెంట శాప్ డైరెక్టర్ పిబిఎస్ఎన్ రాజు (బుచ్చిరాజు) పాల్గొన్నారు.

బండారు సేవలు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - కే కోటపాడు: మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి నియోజకవర్గానికి అందిస్తున్న సేవలను అందరూ వినియోగించుకోవాలని స్థానిక కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షుడు జూరెడ్డి రాము అన్నారు. గురువారం ఎమ్మెల్యే బండారు జన్మదినం సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జూ రెడ్డి రాము ఆధ్వర్యంలో షిరిడి సాయి ఆలయంలో పేదలకు అన్నదానం ఏర్పాటు చేశారు. అంతకుముందు మండల పార్టీ కార్యాలయం ఆవరణలో పార్టీ అధ్యక్షుడు రొంగలి మహేష్, పార్టీ నాయకులు కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం 30 పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కే కోటపాడు కింతాడ ఏ.కోడూరు మాజీ సర్పంచ్‌లు డోకల నరసింహమూర్తి, బండారు నరసింహనాయుడు, లెక్కల మల్లేశ్వరరావు, సబ్బవరపు రామనాయుడు, కన్నూరు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బంగారుతల్లి జాతర

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండల కేంద్రమైన ఎస్.రాయవరంలో శ్రీ బంగారుతల్లి జాతర వైభవంగా జరిగింది. గురువారం ఉదయం నుండి భక్తులు అమ్మవారి ఆలయం కు వచ్చి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భారీ అన్న సమారాధన ఏర్పాటు చేయడంతో భక్తులు వచ్చి అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనం ఆక్రమణ

పశువుల పాకను ఏర్పాటు చేసిన వైనం

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండలంలోని పెదపూడి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అంగన్వాడీ భవనం ప్రాంగణాన్ని ఆక్రమించి గత కొంతకాలంగా గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అక్రమంగా పశువుల పాక నిర్మించాడు. దీంతో చిన్నారులు అంగన్వాడి స్కూలుకు వెళ్లడానికి భయభ్రాంతులకు గురవుతున్నారని, అంతేగాక పశువుల పాక నిర్మాణం జరగడంతో చుట్టుపక్కల పారిశుధ్యం లోపించి చిన్నారులు అనారోగ్యం పాలవుతున్నారని గత కొంతకాలం క్రితం ఐసిడిఎస్ అధికారులు దృష్టికి ఈ సమస్యను గ్రామస్తులు తీసుకెళ్లినప్పటికీ వారు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి ఇకనైనా పశువుల పాకను తొలగించి ఆక్రమణకు గురైన అంగన్వాడి భవన స్థలాన్ని ఖాళీ చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రధాన రహదారిలో గోతుల పూడ్చివేత

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం కొత్తూరు జంక్షన్ ప్రధాన రహదారిలో ఉన్న గోతులును ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు స్వీయ పర్యవేక్షణలో గురువారం పూడ్చి వేయిస్తున్నారు. అధ్వాన్న రహదారులు, అతి ప్రమాదాలుతో వస్తున్నటువంటి ప్రజా వ్యతిరేఖత, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎమ్మెల్యే రోడ్ల మరమ్మతులకు పూనుకున్నట్లు తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో చోడవరం అనకాపల్లి బి.యన్.రోడ్లో గల గుంతలను పూడ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ తన నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా ప్రజా శ్రేయస్సును, అభివృద్ధిని సాధించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు. ప్రజల ఇబ్బందులు, సమస్యలను నేరుగా ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ. పి.ఆంజనేయులు, ఈవో శ్రీనివాసరావు, సి.ఐ. పి.అప్పలరాజు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కనిశెట్టి మత్స్యరాజు, ఏ.పీ గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాధర్, కాంట్రాక్టర్ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

మాడుగులలో ఘనంగా మరిడి మాంబ పండుగ

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల నుండి ఖండివరం వెళ్లే దారిలో వెలసిన శ్రీమరిడిమాంబ అమ్మవారి పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి తెల్లవారుజాము నుండి నుండి ఆలయ ప్రధాన అర్చకులు జరుగుబిల్లి సుబ్బారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని పసుపు కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు.

తూతూమంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

అనవసర విద్యుత్తు కోతలపై విరుచుకు పడ్డ ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర - సబ్బవరం: మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం తూతూ మంత్రంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎంపీపీ బోకం సూర్యకుమారి హాజరైనారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు అనవసర విద్యుత్తు కోతలపై అధికారులను నిలదీసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల గత కొద్దిరోజులుగా మండలంలోని విద్యుత్ కోతలు ఎక్కువ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు. దీనికి సంబంధించి అధికారులు స్పందిస్తూ లో వోల్టేజ్ సమస్య వల్ల మండలంలోని విద్యుత్తు సమస్యలు తలెత్తుతున్నాయని రాంపురం నుండి అంతకాపల్లి సబ్ స్టేషన్ కు లైను రావాల్సిందని ఉందని అన్నారు. అలాగే పెద ముషిడివాడ నుండి సబ్బవరం సబ్ స్టేషన్ కు లైను పనులు అవుతున్నాయని, వీటి కారణంగా రిపేర్లు, మరమ్మతులు జరుగుతున్నందున విద్యుత్తు కోతలు విధిస్తున్నామని తెలిపారు. అలాగే ఖరీఫ్ సీజన్ రావడంతో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో 50% సబ్సిడీతో వ్యవసాయ విత్తనాలు, మొక్కలు, పనిముట్లు, యంత్రాలు తదితర వస్తువులు పొందవచ్చునని, కోటి రూపాయలు వరకు రైతులకు సబ్సిడీపై బ్యాంకర్ విల్లింగ్ ఉంటే అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు. అలాగే పశు సంవర్ధక శాఖ కు సంబంధించి అధికారులు మాట్లాడుతూ పశుగ్రాస విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పలు శాఖల అధికారులతో ఎంపీపీ సూర్యకుమారి సమీక్ష నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో చర్చించిన సమస్యలని వచ్చే సర్వసభ్య సమావేశానికి పరిష్కరించాలని అధికారులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. పద్మజ వైస్ ఎంపీపీ - 1శరగడం ఝాన్సీ లక్ష్మీరాణి, డిప్యూటీ తాసిల్దార్ సిహెచ్. అప్పారావు, ఏవో కె.శివ నారాయణ ప్రసాద్, ఈ ఓ ఆర్ డి చైతన్య, పలు శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలకు తల్లికి వందనం అమలు చేయాలి

విశాలాంధ్ర - నక్కపల్లి: అంగన్వాడి కార్యకర్తలకు తల్లికి వందనం అమలు చేయాలని కోరుతూ గురువారం అంగన్వాడీ కార్యకర్తలు ఎంపీడీవో సీతారామరాజు, తహాశీల్దార్ నరసింహమూర్తిలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణలోకి తీసుకోవద్దని కేవలం గౌరవ వేతనం మాత్రమే ఇస్తున్నారని ఈ మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడికి సిబ్బందికి అమలు పరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు దుర్గారాణి తదితరులు పాల్గొన్నారు.



యోగాంధ్ర కోసం ట్రాఫిక్ మళ్లింపు: ఎస్పీ తుహిన్ సిన్హా

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ఈ నెల 21న విశాఖపట్నం సాగర తీరంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతున్నారు. భారీ స్థాయిలో జరుగనున్న ఈ కార్యక్రమానికి అనేక జిల్లాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. జిల్లా 24 మండలాల నుంచి విశాఖ, పీఎం పాలెం, ఎస్.వి.పి లా కాలేజ్ వద్ద ఏర్పాటు చేసిన 37 కంపార్టుమెంట్లలో ప్రజలు యోగాంధ్రకు బస్సుల ద్వారా చేరుకోనున్నారు. ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు, బస్సులు కింది మార్గాల్లో ప్రయాణించాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.

రూట్ - 1: మండలాలు:

అనకాపల్లి, వి.మాడుగుల, చీడికాడ, కె.కోటపాడు, చోడవరం, దేవరపల్లి, బుచ్చయ్యపేట, రోలుగుంట, రావికమతం, సబ్బవరం మండలాలకు చెందిన బస్సులు

చిన్నయ్యపాలెం జంక్షన్, సబ్బవరం, పెందుర్తి, గండిగుండం, శోంట్యాం అండర్ బ్రిడ్జి, అడవివరం, హనుమంతవాక, లా కాలేజ్, ఐటి సెజ్ దారిలో ప్రయాణించాలని తెలిపారు.

రూట్ - 2: మండలాలు:

పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, ఎలమంచిలి, కసింకోట, మునగపాక, కోటవురట్ల, నర్సీపట్నం, మాకవరపాలెం, గొలుగొండ, నాతవరం మండలాలకు చెందిన బస్సులు

నేషనల్ హైవే, తాళ్లపాలెం జంక్షన్, కసింకోట, జలగల మధుం, సబ్బవరం, పెందుర్తి ? గండిగుండం, శోంట్యాం అండర్ బ్రిడ్జి, అడవివరం, హనుమంతవాక, లా కాలేజ్, ఐటి సెజ్ ద్వారా ప్రయాణించాలని తెలిపారు.

రూట్ - 3:మండలాలు:

రాంబిల్లి, అచ్యుతాపురం, పరవాడ మండలాల ఇండస్ట్రియల్ %ఒ% విద్యార్థుల బస్సులు

లంకెలపాలెం, గాజువాక, ఎన్ఏడి, గోపాలపట్నం, సింహాచలం, అడవివరం, హనుమంతవాక, లా కాలేజ్, ఐటి సెజ్ (స్టీల్ ప్లాంట్, కూర్మన్నపాలెం, గాజువాక) ద్వారా ప్రయాణించాలని తెలిపారు.

పాయకరావుపేట నుండి విశాఖ దిశగా వెళ్లే భారీ వాహనాలు జూన్ 20 సాయంత్రం 6 గంటల నుంచి నిలిపి వేయబడతాయని

సాధారణ వాహనాలు , అత్యవసర వాహనాలు

పాయకరావుపేట నుండి నేషనల్ హైవే మీదుగా ఆనందపురం వైపు మళ్లించబడతాయని తెలిపారు. అత్యవసర వాహనాలకు ప్రయాణానికి ప్రత్యేక వెసులుబాటు కల్పించబడుతుంది. కంపెనీలకు చెందిన బస్సులు 20వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి నిలిపివేయబడతాయని ఎస్పీ తెలిపారు.

ట్రాఫిక్ రద్దీ లేకుండా యోగాంధ్ర కార్యక్రమం విజయవంతంగా జరుగేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది పటిష్ఠంగా బందోబస్తు నిర్వహించాలి. 37 కంపార్టుమెంట్లలో ప్రజలు సురక్షితంగా చేరేలా చూడాలి. బస్సులను కేటాయించిన పార్కింగ్ స్థలాల్లోకి సజావుగా నడిపేందుకు ఇతర శాఖలతో సమన్వయంతో పనిచేయాలి. ట్రాఫిక్ నియంత్రణలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ఉండాలి," అని అన్నారు.

జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులకు సంబంధించిన 48 బస్సులు కూడా ఈ రూట్లలోనే ప్రయాణించాలన్నారు.

సబ్సిడీపై విత్తనాలు, వ్యవసాయ యంత్రాలు పంపిణీ

- స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు

విశాలాంధ్ర - చోడవరం : మండలంలోని లక్కవరం గ్రామంలో రైతాంగానికి ఖరీఫ్ సీజన్ ప్రభుత్వ సబ్సిడీ విత్తనాలు వ్యవసాయ యంత్రాలను స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సాగు చేయడానికి అనుకూలంగా ఉండే అన్ని రకాల వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఏడాది ఖరీఫ్ సీజన్లో రైతాంగానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతాంగానికి కావలసిన విత్తనాలను ప్రభుత్వ సబ్సిడీ ధరలపై సరఫరా చేయనున్నట్లు తెలియజేశారు. ప్రతీ కేజీ విత్తనానికి పది రూపాయలు చొప్పున లేదా బస్తాకి రూ.300 లు చొప్పున ప్రభుత్వం రాయితీ అందిస్తుందని ఈ రాయితీని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా రైతులకు పెట్టుబడి తగ్గించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని తెలియజేశారు. అంతేకాకుండా రైతులకు వ్యవసాయం లాభసాటిగా ఉండాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. దీనిలో భాగంగానే వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రైతన్నలకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేస్తున్నట్లు తెలిపారు. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులకు పవర్ టీల్లరు మరియు స్ప్రేయర్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ యాంత్రీకరణ చాలా అవసరమని రైతులకు యంత్ర పరికరాలను రాయితీపై అందించే విషయంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేశారు. అంతేకాకుండా రైతులు కోరిన పలు సమస్యలను ఖచ్చితంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఈ. పావని, ఏ.ఈ.ఓ. కిరణ్, లక్ష్మణ్, రైతు సేవా కేంద్రం వీ.ఏ.ఏ మణికుమారి, గవర కార్పరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాధర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనిశెట్టి మత్స్యరాజు, లక్కవరం గ్రామ సర్పంచ్ శీరంరెడ్డి వెంకట రమణ (శ్రీను), టీడిపి నాయకులు నాగులపల్లి సూర్యనారాయణ, హొబ్బలరెడ్డి శ్రీను, కొప్పు నారాయణరావు, కర్రి కోటేశ్వరరావు, రైతన్నలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకను జులై 7వ తేదీన అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ అనకాపల్లి జిల్లా ఇంఛార్జి పోచపల్లి వెంకట్రావు మాదిగ పిలుపునిచ్చారు.

మండలంలోని మంగవరం గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంతో వర్గీకరణ సాధించుకున్నామని తెలిపారు. ఈ సంధర్భంగా ఎమ్మార్పీఎస్ పాయకరావుపేట మండల నూతన అధ్యక్షుడిగా ఆరుగుల రమేష్, పట్టణ అధ్యక్షుడుగా ఆరుగుల కొండబాబులను జిల్లా నాయకులు నియమించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు యలక మల్లిబాబు, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లి చిన్న అప్పారావు, పాయకరావుపేట నియోజకవర్గ ఇంఛార్జి గంపల చినరాజు, ఎలమంచిలి నియోజకవర్గం ఇంఛార్జి కుందూరు ప్రవీణ్ కుమార్, ఆరుగుల రమేష్ , బొడ్డపాటి సతీష్ , ఆరుగుల మోషే , బొడ్డపాటి రాజుబాబు, దూలపల్లి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయకరావుపేట పట్టణానికి చెందిన జగతా రాజేశ్వరి అనారోగ్యం కారణంగా వైద్య ఖర్చులు నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 60,500 చెక్ ని

పాయకరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు చించలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షులు యాళ్ళ వరహాల బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెదిరెడ్డి చిట్టిబాబు, పెదిరెడ్డి శ్రీను, గూటూరు శ్రీనివాసరావు, ఆచంట దొర, పల్లా విలియం కేరి, మలిపెద్ది వెంకటరమణ, పెంకే గోవింద్, ముక్కుడుపల్లి దాసు, పల్లా ప్రసాద్, తాటిపాక లోవరాజు, రాజాన ఆది, ముంజులూరి దుర్గా ప్రసాద్, అనిశెట్టి వెంకట సూరి తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ భీమా, పథకాలపై అవగాహన

విశాలాంధ్ర - చోడవరం: గ్రామీణ పోస్టల్ భీమా (ఆర్ పి ఎల్ ఐ), ఇన్సూరెన్స్ తదితర పథకాలపై ప్రభుత్వ ఆదేశాలతో గ్రామీణ ప్రాంతాలలో గల పోస్టల్ సిబ్బంది .... బ్రాంచి పోస్టుమాస్టర్లు, సహాయక బ్రాంచి పోస్టుమాస్టర్లు కు అధికారులు గురువారం అవగాహన కల్పించారు. తద్వారా గ్రామీణ ప్రజానీకానికి పోస్టల్ సేవలు వినియోగించవచ్చునని తెలిపారు. చోడవరం సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ టి.రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ సి. హెచ్. శ్రీనివాసరావు, పోస్టల్ సర్కిల్ కార్యాలయం ఏ.డి. శివ నాగరాజులు హాజరయ్యారు. పోస్టల్ పథకాలు పై వారు మాట్లాడుతూ అనకాపల్లి డివిజన్ పరిధిలో పి.ఎల్.ఐ/ ఆర్.పి.ఎల్.ఐ ద్వారా 58 లక్షల రూపాయలు ప్రీమియం సాధించామన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం తదితర పథకాల ద్వారా అందిన సొమ్మును పోస్టల్ పొదుపు ఖాతాలుతో గ్రామాల్లోని పోస్ట్ ఆఫీస్ ల ద్వారా డబ్బులు ఎప్పటికప్పుడు తీసుకోవచ్చునని తెలియజేశారు. అలాగే అధిక వడ్డీ, బోనస్ లతో గ్రామీణ తపాలా బీమా 18 - 60 సంవత్సరాలు మధ్య గల స్త్రీ పురుషులకు అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఏడాదికి రూ.700 లు. చెల్లిస్తే, సుమారు 5 లక్షల రూపాయల వరకు వ్యక్తిగత ప్రమాద బీమా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.ఓ, ఆర్. పి.ఎల్.ఐ డెవలప్మెంట్ అధికారి పరాసరావు, చోడవరం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ జి.మంగమ్మ చీడికాడ బుచ్చయ్యపేట చోడవరం దేవరాపల్లి మాడుగుల తదితర మండల గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న బీ.పీ.ఎం.లు, ఏ.పీ.ఎం.లు, డివో సిబ్బంది, గ్రామీణ డాక్ సేవక్ లు, పోస్ట్ మ్యాన్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యోగాంధ్ర విజయవంతంపై అవగాహనకు ముందస్తు చర్యలు

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ఈ నెల 21న జరగనున్న అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నం సాగరతీరంలో పెద్ద ఎత్తున చేపడుతున్న యోగాంధ్ర కార్యక్రమంను విజయవంతం చేసేందుకు అధికారులు మరియు ఇతర సిబ్బంది నిర్వహించాల్సిన బాధ్యతలపట్ల అవగాహన కల్పించేందుకు జూన్ 19న యోగాంధ్ర ట్రయల్ రన్ నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఇన్చార్జ్‌గా నియమించే అధికారులు, భద్రత విధులు నిర్వహించేపోలీసు అధికారులు, సిబ్బందికి వారు నిర్వహించాల్సిన విధులు, బాధ్యతలు పట్ల అవగాహన కల్పించేందుకు ముందస్తుగాయోగాంధ్ర ట్రయల్ రన్ నిర్వహించామన్నారు. విశాఖ ఐటి సెజ్ నుండి కాపుల ఉప్పాడ వరకు ఏర్పాటు చేసిన 59 కంపార్టుమెంట్లలో పాల్గొనేందుకు వచ్చే ప్రజలు బస్సుల్లో ఏవిధంగా, ఏ రూట్ లో చేరుకోవాలి, వాహనాలను ఎక్కడపార్కింగు చేసుకోవాలి, బస్సులో ప్రయాణించిన ప్రజలు ఏ కంపార్టుమెంటుకు, ఎలా చేరుకోవాలన్న విషయాలు గురించిజిల్లా ఎస్పీ మరియు ఇతర అధికారులు ఆయా బస్సులు, కంపార్టుమెంటు ఇన్చార్జ్ అధికారులకు అవగాహన కల్పించారు. యోగా కార్యక్రమం ముగిసిన తరువాత ప్రజలు తిరిగి పార్కింగు స్థలాలకు ఏవిధంగా చేరుకోవాలి, ఆయా బస్సులు ఏవిధంగా వారి గమ్య స్థానాలకు చేరుకోవాలన్న విషయాలపట్ల అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు అధికారులు, సిబ్బంది చేపట్టాల్సిన చర్యలు గురించి జిల్లా ఎస్పీ దిశా నిర్ధేశం చేసారు. విజయనగరం నుండి 16 బస్సుల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు, లైజన్ అధికారులు సాధారణ ప్రయాణికుల వలే పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించి, గమ్య స్థానాలకు చేరుకోగా, వారితోపాటు జిల్లా ఎస్పీ మరియు ఇతర పోలీసు అధికారులు కూడా ఆయా బస్సుల్లో ప్రయాణించి, బస్సులను నిలిపే పార్కింగు స్థలాలు, యోగాలో పాల్గొనేందుకు కేటాయించిన కంపార్టుమెంట్లును స్వయంగా పరిశీలించి, ఇన్చార్జ్ అధికారులకు ప్రత్యక్షంగా చూపడమైనదన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనే 660 బస్సుల్లో జిల్లా నుండి ప్రజలు సముద్ర తీర ప్రాంతానికి రానున్నందున ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని, ప్రతీ ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని, అధికారులసూచనలను ఎప్పటికప్పుడు పాటిస్తూ, వ్యవహరించాలని, నియంత్రణ చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులు, సిబ్బందినిజిల్లా ఎస్పీ ఆదేశించారు. ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, జిల్లా కలెక్టరు డా.బి.ఆర్.అంబేద్కర్, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఎపిఎస్పీ బెటాలియన్ ఐజిపి బి.రాజకుమారి, పలువురు రెవెన్యూ ఉన్నతాధికారులు మరియు ఇతర పోలీసు అధికారులు కంపార్టుమెంట్లును, పార్కింగు స్థలాలను స్వయంగా సందర్శించి, అక్కడ విధులు నిర్వహించే అధికారులు,సిబ్బందికి దిశా నిర్ధేశం చేసారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, ఎఆర్ ఎస్పీ అశోక్ కుమార్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, పలువురు డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రికి పరికరాలు అందజేత

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: సేవ చేయడంలోనే నిజమైన ఆనందం ఉంది" అనేది వారి తత్వం. అలాంటి సామాజిక సేవయే తమ ధ్యేయం ఎన్నో పాఠశాలలకు, ఆసుపత్రులకు, అనాథాశ్రమాలకు, వృద్ధాశ్రమాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మరియు వాటియొక్క అవసరాలను నెరవేరుస్తూ ఎన్నో సంవత్సరాల నుండి విరాళాలను సహాయంగా అందిస్తూ వాటిని బాగుచేయడానికి అహర్నిశలు కృషి చేస్తున్న వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామ రాజు గురువారం పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, విజయనగరం శాసన సభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజుతో కలసి విజయనగరం ఘోషా ఆసుపత్రికి 30 లక్షల రూపాయలు విలువ గల వైద్య పరికరాలు అందించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పాకలపాటి రఘు వర్మ పాల్గొన్నారు.

ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర - బొబ్బిలి : రాజా ప్యాలస్లో ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) ప్రజాదర్బార్ నిర్వహించారు. బొబ్బిలి పట్టణం,

రామభద్రపురం, బాడంగి, తెర్లాం, బొబ్బిలి మండలాలు నుంచి వచ్చిన నాయకులు తమ సమస్యలను ఎమ్మెల్యే బేబి నాయన దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే, బొబ్బిలి పట్టణం టీడీపీ అబ్జర్వర్ ఉరిటి సురేంద్ర ఎమ్మెల్యే ని కలిసి పార్టీ సంబంధిత విషయాలపై పట్టణ చైర్మన్, పార్టీ అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులతో కలిసి చర్చించారు.. తెర్లాం, బాడంగి మండలాలకు నూతన పీఓ లుగా భాద్యతలు తీసుకున్న అధికారులు ఎమ్మెల్యే గారుని మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం, యోగాంధ్ర-2025 సందర్భంగా చిత్రలేఖనం పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి సాధించిన సనపతి కృష్ణను (బొబ్బిలి తారకరామ కాలనీ వాసి) అభినందించి, సత్కరించారు.

జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోండి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి

విశాలాంధ్ర - విజయనగరం కంటోన్మెంట్ : వచ్చేనెల 5వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ చేయాలని ఎం. బాబిత జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, విజయనగరం వారు ఉమ్మడి జిల్లాలైన, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలలోని వున్నా న్యాయమూర్తులు అందరితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, రాజీ పడదగిన క్రిమినల్ కేసులను, మోటార్ ప్రమాద భీమా కేసులు, బ్యాంకు కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, మనీ కేసులు, ప్రామిసరీ నోట్ కేసులు, పర్మినెంట్ ఇంజక్షన్ దావాలు ఎగ్జిక్యూషన్ పిటిషన్ ,ఎలక్ట్రిసిటీ కేసులు, ఎక్సైజ్ కేసులు, ల్యాండ్ కేసులు, కుటుంబ తగాదాలు ,వాటర్ కేసులు, మున్సిపాలిటీ కేసులు ప్రిలిటిగేషన్ కేసులు, ఇరు పార్టీల అనుమతితో రాజీ మార్గంలో శాశ్వత పరిస్కారం చేయాలని జిల్లా న్యాయ మూర్తి తెలియజేసిరి .ఈ కార్యక్రమం లో ఏ. కృష్ణ ప్రసాద్ , సీనియర్ సివిల్ జడ్జి కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, విజయనగరం, ఉమ్మడి జిల్లాలైన విజయనగరం పార్వతీపురం జిల్లాల్లో ఉన్న న్యాయమూర్తులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.